4. సంఘ కార్యక్రమములందు - సహకరింతుము ప్రతీతో = భంగ పరచెడి పనులన్నిటి - కృంగదీసెదమనిశము ॥
5. ప్రేమతోడను పొరుగువారిని - ప్రియులుగను భావింతుము = క్షమయు స్నేహము నేర్చి ప్రభుకడ - శాంతితో జీవింతుము ॥
6. శక్తిగొలది శరీరబలమును - శ్రమను క్రీస్తుకు నిత్తుము = భక్తితో హృదయమును పూర్తిగ - ప్రభునికే యర్పింతుము ॥
7. చిన్నవారలు దైవరాజ్యపు - చిఱుత వారసులంచును = అన్నివేళల వారి వృద్ధికి - మిన్నగ దోడ్పడెదము ॥
8. పెద్దవారలు దైవజనులని - పేర్మితో భావింతుము = శుద్ధదగు ప్రభు క్రీస్తు మనసును - శ్రద్ధతోడను జూపుచు ॥
9. జీవితంబున ప్రభుని ప్రేమా - శీసులను ప్రసరింతుము = దివ్యజ్యోతుల రీతి వెలుగుచు - దివ్యసన్నిధి నుందుము ॥

-ఏ. చార్లెస్ కిన్సింగర్

## 519 క్రైస్తవ గృహము

రా -కాంభోజి తా-ఆది

రమ్ము రమ్ము మా యింటికి తండ్రీ రమ్ము రమ్ము ॥

1. జగములగన్న ప్రేమ గర్భుడవు - జగములకావల నుందువె నీవు = సరగ రమ్ము నీ బిడ్డలగృహమును సందీపనంబు జేయ ॥రమ్ము రమ్ము॥
2. సంతస ప్రేమాశాంతంబుల నిశాంతంబై యీ గృహ = మెల్లప్పుడు - సంతత స్వర్గవాసరూపమై - సమృద్ధి పొందునటుల ॥రమ్ము రమ్ము॥
3. అనలజ్వాల సపర్యలు వదలి - యనిలపక్ష సంచరణమువదలి = అనయము నీ గృహవాసివి నీవై - యాశీర్వదించునటుల ॥రమ్ము రమ్ము॥
4. నీ ఘననామోచ్చరణము చేత - నీ గృహమెల్లను పావనమై నీ = యాగప్రేమ మర్మంబులు జగతి -బాగుగ దెలియునటుల ॥రమ్ము రమ్ము॥

-ఇ.జి. ఆనందము



## 520 క్రైస్తవ గృహము

రా -శంకారాభరణము (చాయ : ఎందుకు మరచితివి) తా-త్రిపుట

ఎంతో రమ్యంబైనది భూతలమందు - ఎంతో మాన్యంబైనది = చెంత జేరి యేసు వింత పాదాబ్జముల - సంతసంబున పూజసల్పు క్రైస్తవ గృహము ॥ఎంతో॥

1. పిల్ల లొలీవ మొక్కలై - బల్లల చుట్టు - ఎల్లప్పుడు ఆడుచున్ = నుల్లమందున యేసు చల్లని వాక్యంబున్ - నెల్ల వేళల దలచి నుండుచుండెడి గృహము ॥ఎంతో॥
2. తల్లిదండ్రు లైక్యత - దనరుచునుండి - దాక్షిణ్య నిధుల జిల్కి = ఎల్లప్రేమామృత మెల్ల వారల కొసగి - కల్లోలములు వీడి - నుల్లసిల్లెడి గృహము ॥ఎంతో॥
3. పొరుగువారల మైత్రిని - పొందుగ గోరి - పొలుపారు నీతిన్ దనరు = నురుతరనాత్మ వరముల పైని గురిపించు- వరదాత యేసున్ - ప్రార్థించు క్రైస్తవ గృహము ॥ఎంతో॥
4. శోధనల నన్నింటిని సర్వదా పైచి - శోభిల్లు విశ్వాసమున్ - మోద మొందగ యేసునాధు నందున నిల్పి సాదరంబుగ సాక్ష్యమిడెదు క్రైస్తవ గృహము ॥ఎంతో॥
5. వ్యర్థ ఖర్చుల మానుచు- వర్ధిల్లు కొలది సర్దుకొని జీవించుచున్ = వృద్ధి నొందెడు వేళ శ్రద్ధాభక్తులతో డా - ఇద్ధరిత్రిని దశమభాగ మొసగెడు గృహము ॥ఎంతో॥

- ఎం.ఆనందము